అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..




నకిలీ పాస్ పుస్తకాలతో బ్యాంక్ లకు కుచ్చుటోపి.





సంపుటి - 2 సంచిక -152 శనివారం 30 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై



2లో.

## ఆగని వానలు

- అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..
- ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే
- ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

2లో.





# మెరుగైన బోధన ప్రమాణాలు

### అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్

### విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్

**హైదరాబాద్, ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. మిగతాది 2లో...



## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే

2లో.

### : టోక్యోలో మోదీ

టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం


ప్రపంచమంతా భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని

త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా

## హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

### ట్యాంక్‌బండ్‌పై ఆంక్షలు అమలు

**హైదరాబాద్, ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** హైదరా బాద్ మహానగరంలో గణేష్ నిమజ్జనాలు ప్రారం భం అయ్యాయి. శుక్రవారం ట్యాంక్ పరిసర ప్రాం తాల్లో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. గణేష్ నిమజ్జనాల సందర్భంగా శుక్రవారం నుంచి సెప్టెంబర్ 5 వరకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలను బట్టి ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ప్లాజా పీవీఎన్ఆర్ మార్గ్‌లలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి వరకు మిగతా2లో...





## స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

**హైదరాబాద్, ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా..



## జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

### రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

జిఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్

న్యూఢిల్లీ, **ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1. 5కోట్ల నుండి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులుమిగతాది 2లో...

## వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం

### విశాఖలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ లో చంద్రబాబు

మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్‌కు ఏపీలో పెట్టుబడి అవకాశాలు!: చంద్రబాబునాయుడు

అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన

విశాఖ **ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలకు గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగాల్లో రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడులను సాధిస్తామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. మిగతాది 2లో...



## రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం



బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్

విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం

ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్

# జిఎస్టీ సవరణల నష్టాన్ని కేంద్రమే భరించాలి

(మొదటి పేజి తరువాయి)

సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి.

# జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

**హైదరాబాద్, ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవల ం వ్యూహా త్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్ర మాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేప ట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్య మివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగు దొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధా న్యమివ్వాలని.. కం-టైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు.

# వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. ఆహార శుద్ధి రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని, భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ఆహార శుద్ధిలో ఆంధ్రప్రదేశ్ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని, దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని తెలిపారు. అదేవిధంగా 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్‌గా ఉందని స్పష్టం చేశారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు**

ఆంధ్రప్రదేశ్‌లో ఆహార శుద్ధి రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఆంధ్రప్రదేశ్ సొంతమని పెట్టుబడిదారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు.

ఆహారం, పానీయాల యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, సుగంధ ద్రవ్యాలు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఆహార శుద్ధి రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

**ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు**

ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఆహార శుద్ధి రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్‌ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలి -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు.

అలాగే ఆహారం, పానీయాల రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తామని అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి పనిచేస్తున్నామని తెలిపారు. ట్రేసబిలిటి, సర్టిఫికేషన్, ప్యాకేజింగ్ లాంటి సవాళ్లపై దృష్టి పెడుతున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

మరోవైపు భారత్‌లో తయారయ్యే ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలతో గ్లోబల్ బ్రాండ్స్‌గా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అందమైన విశాఖ ఇప్పుడు దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా ఖ్యాతి గడించిందన్నారు. త్వరలోనే సీ కేబుల్, డేటా సెంటర్లు కూడా విశాఖలో ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ఏపీలో ఆహార శుద్ధి సహా వ్యవసాయాధారిత పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడులను ప్రోత్సహించేందుకు అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఏపీలో ఫుడ్ మాన్యుఫాక్చరింగ్‌పై చర్చలు**

ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ మూడో ఎడిషన్‌లో ఏపీలో విలువ జోడించిన ఆహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్ చేసిన ఆక్వా ఉత్పత్తుల ఎగుమతులు తదితర అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ఆక్వా రంగంలో బ్రీడింగ్, నాణ్యమైన ఫీడ్, వ్యాధుల నియంత్రణ, ఎక్స్‌పోర్ట్ లింకేజిపై పారిశ్రామికవేత్తలు, నిపుణులు, పరిశోధకులు చర్చించారు.

పంట ఉత్పత్తి అనంతర నష్టాల నివారణ, స్మార్ట్ కోల్డ్ చెయిన్, లాజిస్టిక్స్ సదుపాయాలపై దృష్టి పెట్టే అంశంపైనా చర్చలు జరిగాయి. డైరీ, పౌల్ట్రీ, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల ఆటోమేషన్, ఎగుమతి ప్రమాణాలపై సదస్సులో చర్చించారు. ఈ సమావేశానికి ఏపీ మంత్రులు టీజీ భరత్, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, టీపీసీఐ చైర్మన్ మోహిత్ సింగ్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామిక ప్రతినిధులు, ఆహార శుద్ధి పరిశ్రమలు, ఎగుమతిదారులు, నిపుణులు హాజరయ్యారు.

# రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

**ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.**ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి**'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

**పాలనలో సాంకేతికతకు పెద్దపీట**

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# రుషికొండ ప్యాలెస్ వినియోగిస్తాం

**బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్**

**విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం**

**ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న పవన్**



విశాఖ **ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.


# నేటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ**

**ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్**

**హైదరాబాద్, ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):**, తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు.

నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసన సభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వా హణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసుశాఖ ఉన్నతాధికారుల తో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముంద స్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు,



అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలి జెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

# ఆగని వానలు

**హైదరాబాద్, ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):**ెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

# స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన స్పందించారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్.విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో మీరు అత్యంత చురుకైన నాయకులలో ఒకరు. నిజాం కళాశాల పూర్వ విద్యార్థిగా, మీరు ఎక్స్ వేదికగా మా సమస్యలను ముందుగానే పరిష్కరించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌ల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము అని సుమన అనే విద్యార్థిని ట్వీట్ చేశారు.ఇటీవలే నేను నిజాం కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశాను. టీసీ తీసుకునేందుకు వెళ్తే.. ఆర్టీఎఫ్ రూ. 28 వేలు, ఎంటీఎఫ్ రూ. 14 వేలు చెల్లించాలని అడిగారు. ఇప్పటి వరకు తమకు ఫైనల్ ఇయర్ స్కాలర్‌షిప్ చెల్లించలేదు. మాది మధ్య తరగతి కుటుంబం.. దయచేసి తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నట్లు సుమన్ ప్రభుత్వాన్ని కోరారు.

# హైదరాబాద్‌లో నిమజ్జన సందడి

(మొదటి పేజీ తరువాయి)

ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు- చేశారు. సికింద్రాబాద్ నుంచి వచ్చే వాహనాలను కవాడిగూడ మీదుగా దారి మళ్లించారు. ట్యాంక్ బండ్, ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నిమజ్జనాల కోసం క్రేన్లను ఏర్పాటు చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జన ఊరేగింపునకు సీసీ కెమెరాలు, డ్రోన్లు, కోడ్ స్కిక్కర్లతో పర్యవేక్షిస్తున్నారు. గణేశ్ నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నుంచి హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు- పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ ట్రాఫిక్ ఆంక్షలు సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం 3:00 గంటల నుంచి అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించారు. ఎన్టీఆర్ మార్గ్, పీపుల్స్ ఎలాజా, పీవీఎన్‌ఆర్ మార్గ్ వద్ద వినాయకుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు- చేశామన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..



## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం



**రాయపర్తి/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గాడిపెల్లి యాకయ్య కాలుకు గాయమై చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా శుక్రవారం యాకయ్య ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల రంగా రెడ్డి పరామర్శించారు.మెరుగైన వైద్యం కోసం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పంపించిన 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, గబ్బేట యాకయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, తాటికాయల కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి

**- కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య**



**రాయపర్తి/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):**
భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు భూక్యా సమయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని బాలు నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని గోపి తండా,శివరాం తండా,రత్న తండా,రాజు నాయక్ తండా,బయట కొమ్మరోళ్ల తండా లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ సభ్యులకు ఒక్కో గణపతికి 2000 చొప్పున 7 గణపతి ఉత్సవ కమిటీ సభ్యులకు 14000 రూపాయలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలకు విరాళామందించడం చాలా సంతోషంగా ఉందని,ఉత్సవ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య మోహన్,భూక్య కిషన్,భూక్యా యాకుబ్,భూక్యా రాజు,భూక్య వీరేందర్,గుగులోత్ యాకుబ్,,గుగులోత్ ఆలు, రాంలాల్, భూక్యా బిక్షపతి, నరేందర్,భూక్య నవీన్,రమణ,పనుగంటి యాకమ్మ,పనుగంటి యాకలక్ష్మీ,పద్మ,యాదమ్మ,యాకుబ్, కిషన్,బిక్య,రమేష్, పద్మ కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి...

## సామజిక యువ నాయకుడు జోగుల సంపత్









వర్ధన్నపేట/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):
యువత స్వయం ఉపాధిపై ద్రుష్టి సారించాలని సామజిక యువ నాయకుడు జోగుల సంపత్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండల కేంద్రం లో మాట్లాడుతూ నిరుపేద కుటుంబ్బాల్లో జీవణం కొనసాగిస్తున్న యువతీ యువకులు స్వయం ఉపాధిపై ద్రుష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. వర్ధన్నపేటలోని కుటుంబం సభ్యులు పేళ్లిలుఐనా యువతీలు, చదువు మధ్యలో ఆపేసిన వారు ఉద్యోగం కోసం ఎదిరిచూస్తున్న వారు సమయాన్ని వృధా చెయ్యకుండా యువపరివర్తన్ ఫౌండేషన్ ద్వారా వర్ధన్నపేటలో మహిళల కోసం మగ్గం,టైలరింగ్,బ్యూటీ పార్లర్ శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.ఆసక్తి గల వారు యువపరివర్తన్ ఫౌండేషన్ అందిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

**శిక్షణల వివరాలు**
శిక్షణ: టైలరింగ్
వ్యవధి: 45 రోజులు
ఫీజు: 1500 /- 15 మంది బ్యాచ్ కి)
శిక్షణ: మగ్గం వర్క్
వ్యవధి: 45 రోజులు ఎ ఫీజు: 1500 (15 మంది బ్యాచ్ కి )
శిక్షణ: బ్యూటీ పార్లర్
వ్యవధి: 3 నెలలు %ఝఎం% ఎ ఫీజు: 5000(15 మంది బ్యాచ్ కి)

**సదుపాయాలు**
నిపుణుల శిక్షణ
డాక్యుమెంట్లు: ఆధార్, 2 ఫోటోలు
శిక్షణ అనంతరం సర్టిఫికెట్స్ ఇవ్వబడును

**సంప్రదించవల్సిన నంబర్స్**
జి.రంజిత్ 8328655542
జోగుల సంపత్ 96768 43762

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలి

**- మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**





**రాయపర్తి/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని మాజి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.శుక్రవారం మండలంలోని ఊకల్ గ్రామంలో మండల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు.అబ్బధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలు గోస పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను చితుగా ఒడిస్తారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా రూపాకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందనీ,పార్టీ నాయకులు ఓటర్ లిస్ట్ పట్టుకొని గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి ఓటు హక్కు ఉందో లేదో అవగాహన కల్పించాలని కోరారు.బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కునే బాధ్యత నాదని అన్నారు.అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపేందర్ రెడ్డి, దామారాశెట్టి యాకయ్య, బండపల్లి యాకయ్య, డికొండ నరహరి, అడ్లూరి సత్యనారాయణ, భూక్య వెంకన్న, భూక్య రాజు, భూక్య రమేష్ బీఆర్ఎస్ పార్టీ లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహ నాయక్,మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,పాక్స్ ఛైర్మెన్ కుందూరు రామచంద్రా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,నాగపురి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో ఘనంగా తెలుగు భాషా, క్రీడా దినోత్సవం వేడుకలు..

**సత్తుపల్లి/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి లోని స్థానిక గుడిపాడు రోడ్ నందు గల త్రివేణి పాఠశాలలో ఆగస్టు 29 తెలుగు మాతృభాష, జాతీయ క్రీడా దినోత్సవం లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా ప్రాచీన, ఆధునిక కవుల, తెలుగు తల్లి వేషధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మరొక కార్యక్రమంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులకు వ్యాయామ క్రీడా కార్యక్రమాలు నిర్వహించి వ్యాయామం వలన కలిగే



ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ సరిత గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలవేసి తన సందేశంలో తెలుగు మాతృభాష విశిష్టతను, విద్యార్థి జీవితంలో వ్యాయామ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, క్యాంపస్ ఇంచార్జ్ వంశీ, హైస్కూల్ ఇంచార్జ్ పవన్,



వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పద్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలుగు ఉపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ విద్యార్థిని విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

## గణేష్ పూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువనాయకులు చీకటి రవి రజిత దంపతులు





**తల్లాడ/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామం లో నిమ్మగూడెం రామాలయం దగ్గర ఎన్టీఆర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులు లో భాగంగా 3 వ ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ ఉపాధ్యక్షులు చీకటి రవి రజిత దంపతులు పిటలు మీద కూర్చొని పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం ఊరేగింపు కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ తెలియచేసారు ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు గుమ్మా హరి. బెజవాడ శివ. గుమ్మా శ్రీను. ఉద్ధగిరి అనిల్. చీకటి రవి. పుచ్చకాయల గణేష్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే,
# బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ .





**వరంగల్/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):**గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ 55వ డివిజన్ లో కొలువుదిరిన గణనాదునికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ 55వ డివిజన్ లో బాలనగర్ నక్షత్ర కాలనీ లో బాలనగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘననాధుని ప్రత్యేక పూజకు బిజెపి నాయకులు మాందోటి మహేందర్ ఆహ్వానం మేరకు హాజరై పూజలు చేశాన్నారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడేం రాజేందర్, పేరాల కుమారస్వామి, కాలనీ అధ్యక్షులు వల్లాల సదానందం,ఉపాధ్యక్షులు సురేందర్,ఉత్సవ కమిటీ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు మందిరంలో దుప్పట్లో పంపిణి చేసిన ,పాస్టర్ ఇజ్రాయిల్



**తల్లాడ/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం నూతనకల్లు గ్రామంలో వికలాంగులకు వృద్ధులకు దుప్పట్లో అందించిన వారు బ్రదర్ కె ఇశ్రాయేలు శుక్రవారం మాట్లాడుతూ మానవత్వానికి సాటుకొని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా పేదల పెన్నిధిగా పేదలకు వికలాంగులకు వృద్ధులకు అందిస్తూ ప్రార్థించే పెదాలు కన్నా సాయం చేసే చేతులు మిన్న అను మాట ప్రతి ఒక్కరు హృదయం లో మరుపు రావాలని కోరారు ఈ కార్యక్రమంలోకి మండలం టీ సీ సీ సెక్రెటరీ దేవ సహాయం కల్లూరు డివిజన్ అధ్యక్షులు టీ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు

## -విగ్రహదాత తల్లిదండ్రులతో ప్రత్యేక పూజలు



**స్టేషన్ ఘన్పూర్/ఆగస్టు29 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొత్తపల్లి గ్రామ బస్టాండ్ వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద విగ్రహ దాత పోతుల శ్రీధర్ రెడ్డి తల్లిదండ్రులు పోతుల ఉపేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైతన్య యూత్ నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామ బస్టాండ్ వద్ద గత 15 ఏళ్లుగా నిరంతరాయంగా గణపతి విగ్రహం ప్రతిష్టిస్తోందని, ఈ సంవత్సరం 16వ సంవత్సరం కావడంతో గ్రామానికి చెందిన పోతుల శ్రీధర్ రెడ్డి స్వయంగా రూ.15,116 ఖర్చు చేసి గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారని తెలిపారు. అమెరికాలో ఉన్నందున స్వయంగా రాలేకపోయినా, తొలిరోజు పూజలు ఆయన తల్లిదండ్రుల చేత జరిపించడం విశేషమన్నారు.గ్రామానికి చెందిన పలువురు పెద్దలు వృత్తిరీత్యా బయట ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, తమ ఊరిని మరవకుండా ప్రతి ఏడాది చైతన్య యూత్ కార్యక్రమాలకు అండగా నిలుస్తున్నారని చెప్పారు. అలాగే ప్రతి సంవత్సరం గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండప సభ్యులు మరబోయిన దశరథ, ముక్కెర యకరాజు, చెవుల రాకేష్, బూరు ప్రవీణ్, పులిగిల్ల రవీందర్ బాబు, బూరు శేఖర్, మరబోయిన యాకరాజు, రొయ్యల సంపత్, వెలకంటి మహేష్, వడ్లకొండ రమేష్, మరబోయిన రమేష్, గట్టు కిషోర్, బూరు మధుకర్, బూరు గణేష్, రంగు రమేష్, గట్టు అశోక్, చల్లోజు రామచంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి విగ్రహం ముందు

# సామూహిక కుంకుమార్చన





**స్టేషన్ ఘనపూర్/ఆగస్టు29 (జర్నలిస్ట్ వార్త):** మండలంలోని తాటికొండలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం గౌరీ అమ్మవారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు జీడికంటి వరుణాచార్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఈ కుంకుమార్చన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని ఆరాధించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో పోకల నరేష్, ఐలోని కిరణ్, ఉమ్మగోని రాజు, దుబ్బాక నాగరాజు, దుబ్బాక ప్రసాద్, పాలకుర్తి నాగరాజు, ఉమ్మగొని రోహిత్, పవన్, దుబ్బాక నరేష్, బలిజ రాజు, ప్రతాపగిరి వంశీ, దుబ్బాక వినయ్, ఉమ్మగొని బలరాం తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ బ్యూరో/ ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన యాట మల్లేష్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మల్లేష్ పార్థివదేహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆర్థిక సహాయం అందజేసి తోడ్పాటునిచ్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబం ధైర్యంగా నిలబడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీహరితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట ఎస్సై సాయి బాబా ను కలిసిన గౌడ సంఘం నాయకులు





**వర్ధన్నపేట/అగస్తు 29(జర్నలిస్ట్ వార్త):** ఇటీవల వర్ధన్నపేట నూతన పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులలో చేరిన సాయిబాబా ని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో గౌడ సంఘం నాయకులు శాలువా తోసన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై ని సన్మానం చేసిన వారిలో గౌడ్ సంఘం నాయకులు తాళ్లపెల్లి యాదగిరి, కొత్తపెల్లి కాంగ్రెస్ నాయకులు రవి, యువజన నాయకులు అశోక్ తదితరులు ఉన్నారు.

# నిత్యాన్నదానం , సాంస్కృతిక నృత్యోత్సవం.

## ప్రసన్న గణపతి లో ప్రత్యేకత ఇది







**సత్తుపల్లి/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 23 సంవత్సరాలుగా గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి.సత్తుపల్లి శివారులో రెండు ఎకరాల స్థలములు నిర్మాణంలో గల ప్రసన్న గణపతి ప్రాంగణంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు రాత్రి 8 గంటల నుంచి కాదనకుండా భక్తులందరికీ నిత్య అన్న ప్రసాదం అందజేస్తున్నారు.ఈ ప్రాంతంలోని భక్తులు, దాతలు తమ వంతుగా దీనికి సహకారం అందిస్తున్నారు. వంట మేస్త్రులు సైతం రోజుకు కొందరి చొప్పున ఉచితంగా సేవలు అందిస్తున్నారు . ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల భక్తులు సేవలందిస్తున్నారు.

### చెడుకుతావు లేని సాంస్కృతిక ఉత్సవాలు

సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ విద్యాసంస్థలు( ట్రస్మా ) ఆధ్వర్యంలో ప్రసన్న గణపతి క్షేత్రంలో అసభ్యత, అశ్లీలత( చెడు) కు తావు లేకుండా ఆధ్యాత్మిక, దేశభక్తి, సామాజిక , నైతిక, మానవీయ విలువలు పెంపొందించే కూచిపూడి, జానపదం తదితర సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు కొన్ని పాఠశాలలు చొప్పున ఈ యజ్ఞంలో భాగస్వాములు అవుతున్నాయి.



గణపతి మాలధారణ చేసిన భక్తుల ఆధ్యాత్మిక భజనలు, సంకీర్తనలు, ప్రదర్శనలతో భక్తులను అలరింప చేస్తున్నారు.గణపతి మాల ధారణ చేసిన సుమారు 100 మంది భక్తులు ఇక్కడ సేవకులుగా ఉండటం విశేషం.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మంబ్యూరో/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచి పోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సొసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు.వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారినీ నియమించాలని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాకు వచ్చే యూరియా స్టాక్ ఇప్పటి వరకు 60 శాతం మార్కెట్ ద్వారా వ్యవసాయ సహకార సొసైటీలకు, 40 శాతం ప్రైవేటు డీలర్లకు కేటాయించి రైతులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మంత్రి ఆదేశాలు మేరకు పాలేరు నియోజకవర్గం పరిధిలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ఇక నుంచి ప్యాక్స్ ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి ప్యాక్ సొసైటీ పరిధిలో అవసరమైన మేర సబ్ సెంటర్లను అదనంగా ఏర్పాటు చేసి పారదర్శకంగా యూరియా పంపిణీకి చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఉన్న భూమికి తగ్గట్లుగా అవసరమైన ఎరువుల స్టాక్ అందుబాటులో పెట్టాలని, పోలీసుల భద్రతతో ఎకరానికి ఒక బ్యాగ్ చొప్పున రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు పరిశీలించి నేరుగా యూరియా పంపిణీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో ఇతర అవసరాలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు

## - పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన

### క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్ల పంపిణీలో మంత్రి పొంగులేటి





**కూసుమంచి/ఆగస్టు29(జర్నలిస్ట్ వార్త):** ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి 80 మంది లబ్ధిదారులకు శుక్రవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.

ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు.రాబోయే రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాటికాయలలో వ్యవసాయ అధికారుల క్షేత్ర సందర్శన

## రైతులకు కీలక సూచనలు

**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 29 (జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామంలో శుక్రవారం వ్యవసాయ అధికారులు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పంటల పెరుగుదల, రోగాల నివారణ, ఎరువుల వినియోగం, నీటి సద్వినియోగంపై రైతులకు ప్రత్యక్షంగా మార్గదర్శకత్వం అందించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంటలపై ప్రభావం చూపే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తూ, రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలనే సూచనలు చేశారు.

మండల వ్యవసాయ అధికారి రాజేష్ మాట్లాడుతూ, "పంటల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే రైతులు ఆలస్యం చేయకుండా వెంటనే వ్యవసాయ శాఖను సంప్రదించాలి. శాస్త్రీయ సాగు విధానాలు పాటిస్తే రైతులు అధిక దిగుబడులు సాధించగలరు.



రైతుల లాభమే మా ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు. తాటికాయల గ్రామంలో తెలంగాణ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పంపిణీ చేసిన నాణ్యమైన వరి డబ్ల్యుజిఎల్%-%44, కంది డబ్ల్యుఆర్జి%-%121 పంటల క్షేత్రాలను అధికారులు పరిశీలించారు. పంటల పెరుగుదల



పరిస్థితి, పురుగుమందుల వినియోగం, వ్యాధుల నివారణ చర్యలపై వారు సూచనలు ఇచ్చారు.గ్రామంలోని రైతులు అధికారులు ఇచ్చిన సూచనలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారితో ఏఈఓ జై శ్రీ మరియు రైతులు ఉన్నారు

# నకిలీ పాస్ పుస్తకాలతో
# బ్యాంక్ లకు కుచ్చుటోపి.

**కురవిలో పట్టుబడిన నకిలీ పాస్ పుస్తకాల ముఠా..**

**కురవి పోలీస్ స్టేషన్ లో వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు...**

**ముగ్గురు అరెస్ట్..!!**

**మరికొందరిపైన అనుమానాలు..**

**కొందరు బ్యాంకు ఉద్యోగుల ప్రమేయం కూడా ఉందంటూ ఆరోపణలు..!**



**మహబూబాబాద్ భ్యూరో/ ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా కురవి యూనియన్ బ్యాంక్ లో ఒక్కటి కాదు.. రెండు కాదు రైతుల పేరుతో నకిలీ పట్టా పాస్ బుక్ లు తయారు చేసి బ్యాంకు లను బురిడీ కొట్టించే..కొందరు కేటు గాళ్లను పక్కా సమాచారం తో పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహబూబాబాద్ డి ఎస్పి తిరుపతిరావు శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..

కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పాస్ పుస్తకాలతో లోన్ లు కాజేస్తూ బ్యాంకులకు కుచ్చుటోపి పెడుతున్న ముఠాను సమాచారం మేరకు మా ఎస్ ఐ సతీష్ చాకచక్యంగా పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడంతో . తీగలాగితే మరింత అవినీతి డొంక కదిలింది అన్నారు, అరెస్ట్ అయిన ముగ్గురే కాకుండా మరికొందరు బ్యాంకు సిబ్బంది పాత్రధారులు, సూత్రదారులు ఉన్నట్లు తెలిపారు.

ఈ..అక్రమవ్యవహారానికి సంబంధించిన వివరాలను మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు వెల్లడించారు.

అరెస్ట్ అయిన వారిలోఏ 1 గా మూడ్ బాలాజీ, మచ్చ్యాతండా,ఏ2. గా బానోత్ హరికిషన్

అమనగల్, ఏ3.బానోత్ వర్జన్, ఓట్లాపురం గ్రామం, జాఫర్ ఘడ్ మండలం,లోన్ కోసం బ్యాంక్ ల దగ్గరికివెలితే,కనీసం,పట్టించుకోకుండా, సవాలక్ష కొర్రీలతో రాచిరంపాన పెట్టే బ్యాంకు సిబ్బంది తీరుతో విసిగి వేసారిపోయి ఇంక తమకు లోన్ రాదు, అంతో ఇంతో ఖర్చయినా సరే లోన్ ఇప్పించే వారుంటే బాగుండు అనే పరిస్థితి లో ఉన్నవారిని టార్గెట్ చేసుకున్న ,ముగ్గురు నిందితులు మరికొందరి సహకారంతో నకిలీ పాస్ పుస్తకాల దందాకు తెరతీశారు. వీరు ముగ్గురు కలిసి కురవి మండలంలో కొంతమంది రైతులను మభ్యపెట్టి మీకు ఎక్కువ లోన్ ఇప్పిస్తాం అని దానికి ఖర్చు అవుతుంది అని చెప్పి, వారు ఒక్కో పాస్ బుక్ కి రూ.10,000 వసూళ్లు చేసి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించారు. వ్యవహారం అంతా వాళ్లే చూసుకునే ఒప్పందంతో ,నకిలీ పాస్ పుస్తకాల ద్వారా కురవి మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో ఒకరికి,డోర్నకల్ యూనియన్ బ్యాంకు లో ఆరుగురికి, మహబూబాబాద్ యూనియన్ బ్యాంకులో ఒకరికి, మహబూబాబాద్ కెనరా బ్యాంకులో ముగ్గురికి లోన్ లు గా రూ.16,90,000/- విలువ గల లోన్ లు ఇప్పించారు. నిందితులు కురవి యూనియన్ బ్యాంక్ లో మరికొంతమందికి అక్రమపద్దతిలో లోన్ లు ఇప్పించాలనే ఆలోచనతో కురవి మండల కేంద్రానికి కి వచ్చారు. మరికొంతమంది వ్యక్తులవి నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేసి, వీటికి నకిలీ 1బి, ఈసి లు తయారు చేసే పనిలో ఉండగా పోలీసులు వీరిని పట్టుకున్నట్లు డిఎస్పీ తిరుపతిరావు తెలిపారు.వీరిని అరెస్ట్ చేయకపోతే



సుమారు ఒక కోటి రూపాయల వరకు బ్యాంక్ వాళ్ళు రుణాలు ఇచ్చేవాళ్ళని డిఎస్పీ తిరుపతిరావు అన్నారు. ఈ.ముఠాకు చెందిన మరికొంత మంది పరారీలో లో వున్నారని, ఏ..ఏ బ్యాంక్ ల నుండి ఎవరెవరు ఎంతె ఎంత రుణాలు తీసుకున్నారో విచారణ జరుపుతున్నామని తెలిపారు ఎవరినీ ఉపేక్షించేది లేదని, ఇంకా ఈ..అక్రమ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉందో కూడా తేలుస్తామని, ఎవరెవరు ఇలా లోన్ తీసుకున్నారో వారిని కూడా అరెస్ట్ చేస్తామని మహబూబాబాద్ డిఎస్పీ తెలిపారు.నిందితుల ముగ్గరి వద్దనుంచి 23 నకిలీ పాస్ పుస్తకాలు, ఒక లాప్ టాప్, ఒక కంప్యూటర్, రెండు ప్రింటర్ లు, మూడు సెల్ ఫోన్ లు సీజ్ చేసినట్లు డిఎస్పీ తెలిపారు.ఈ.విలేకరుల సమావేశంలో రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు రూ.374 కోట్ల నష్టం:మంత్రి సీతక్క

**ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** రాష్ట్రంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ రహదారులను వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలకు రహదారులు దెబ్బతిన్న నేపథ్యంలో సీతక్క పంచాయతీరాజ్ ఇఎన్సి ఎన్.అశోక్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దెబ్బతిన్న రహదారుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 1291 ప్రాంతాల్లో రహదారులు, కల్వర్టులు దెబ్బతిన్నట్లు ఇంజినీరింగ్ అధికారులు మంత్రికి నివేదించారు. వీటి తాత్కాలిక మరమ్మత్తుల కోసం రూ.22.71 కోట్లు, శాశ్వత మరమ్మత్తుల కోసం రూ.352 కోట్లు, మొత్తంగా



గ్రామీణ రహదారుల పునరుద్ధరణకు రూ.374.71 కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు.మొత్తం 22 గ్రామాలకు రాకపోకలు దెబ్బతినగా, వాటిలో 14 గ్రామాలకు తాత్కాలికంగా రహదారులను పునరుద్ధరించామని వెల్లడించారు. మిగిలిన గ్రామాలకు పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు ఇఎన్సి అశోక్ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా వీలైనంత త్వరగా రహదారుల పునరుద్ధరణ పనులు చేపట్టాలని ఆదేశించారు. రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్న గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. వర్షాలకు తడిచి కూలే ప్రమాదం ఉన్న పంచాయతీరాజ్ భవనాలను తక్షణం ఖాళీ చేయించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు వేగంగా చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# ధర్మసాగర్‌లో మాతృభాషా దినోత్సవం ఘనంగా

## తెలుగు భాషే సంస్కృతి ప్రతిబింబం ఉపాధ్యాయురాలు రాజమ్మ



**హనుమకొండ బ్యూరో/ఆగస్టు 29(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లాధర్మసాగర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ధర్మప్రకాశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా



పాల్గొన్నారు.మాతృభాషా సదస్సులో ఉపాధ్యాయులు, విద్యార్థులు మాతృభాష ప్రాముఖ్యతను వివరించారు. తెలుగు ఉపాధ్యాయురాలు రాజమ్మ మాట్లాడుతూ %-% "మాతృభాష మన ఆలోచనలకు, భావోద్వేగాలకు, సంస్కృతికి ప్రతిబింబం. పిల్లలు మాతృభాషలో నేర్చుకున్న విద్య లోతైనదిగా, నిలకడగా ఉంటుంది. మన భాషలోనే సాహిత్యం, విజ్ఞానం, కలలు సులభంగా అర్థమవుతాయి. తెలుగు భాషను కాపాడితే మన సంస్కృతిని కాపాడినట్టే అవుతుంది" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాతృభాషలో మాట్లాడాలని, వ్రాయాలని, సాహిత్యం చదవాలని సూచించారు. విద్యార్థులు తమ మాతృభాషపై గర్వపడాలని, ఇతర భాషలు నేర్చుకున్నా కూడా మాతృభాషను మరవకూడదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అధికారులు విధుల్లో అలసత్వం చేయకుండా...!విధులు నిర్వహించాలి.

**మండల అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**మహబూబాబాద్ భ్యూరో/ ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** బయ్యారం మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో స్థానిక తహశీల్దార్ నాగరాజు అధ్యక్షతన మండల అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య పాల్గొని, 13,కల్యాణలక్ష్మి, 33,సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి మండలంలో ఇప్పటివరకు 222 కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేశామని సుమారు 2 కోట్ల 22 లక్షల 25 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు.మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా అధికారులతో మాట్లాడుతూ మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు.యూరియా పంపిణీలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత చూపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎంపీడీఓ విజయ లక్ష్మి,మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,భూక్య ప్రవీణ్ నాయక్,తమ్మిశెట్టి వెంకటపతి, సూరం సుధాకర్ రెడ్డి,ఏనుగుల రాకేష్, చెరుకుపల్లి నరసయ్య,నాగరాజు,గట్ల గణేష్,చల్లా సురేష్,తొట్టి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తెస్తున్న చట్టాలపై విస్తృతమైన చర్చ జరగాలి.

**-నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్.**

**బయ్యారం/ఆగస్టు29(జర్ణలిస్ట్ వార్త):** కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తెస్తున్న కీలక బిల్లు నేపథ్యంలో దేశంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు ప్రజాస్వామ్య భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ అన్నారు. అవినీతిని అరికట్టడము ఎంత అవసరమో ప్రజాస్వామ్య రక్షణ అంతే ముఖ్యమని విశ్వసిస్తున్నామని తెలిపారు.ఈ నేపథ్యంలో బిల్లులు,చట్టాలు వేగంగా పాస్ చేయకుండా విస్తృతమైన చర్చ చేయాలని సూచించారు.ప్రజాచర్చ చేయకుండా చట్టాల రూపొందించడం సరైనది



కాదన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకతను పాటించాలన్నారు.పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లులో 30 రోజులు జైలు శిక్ష అనుభవిస్తే 31వ రోజు ప్రజా ప్రతినిధి పదవి పోయినట్లేనని అన్న ప్రతిపాదన ఆందోళనకు గురి చేస్తుందన్నారు.ఈ ప్రతిపాదన రాజకీయ ప్రత్యర్థులపై ఆయుధంగా ఉపయోగించే ప్రమాదం ఉందన్నారు.గవర్నర్లు తమ రాజ్యాంగ పరిమితులను మించి ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని దీనిపై సుప్రీంకోర్టు తిరిగి ప్రశ్నించడం దేశ ప్రజలలో ఆలోచన రేకెత్తించే పరిణామన్నారు.ప్రజాస్వామ్య విలువలు రాజ్యాంగ బలం కాపాడితేనే దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు.అవినీతిని అరికట్టడం ఎంత అవసరమో ప్రజాస్వామ్య రక్షణ అంతే ముఖ్యం అన్నారు.అవినీతి నిరోధం పేరుమీద స్వేచ్చను అనగదొక్కే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రశ్న తలెత్తకుండా పాలకులు సమన్వయంతో పరిపాలన సాగించాలని చెరుకుపల్లి నరేందర్ అభిప్రాయపడ్డారు.